# <u>పాసుపోర్ట్ ఆఫీసర్స్ సమావేశము 2015, న్యూ ఢిల్లీ</u>

జూన్ 27, 2015

1. పాసుపోర్ట్ సేవ దివస్ ను పాటించే సందర్భముగా, జూన్ 23-26, 2015 లలో నాలుగు-రోజుల పాసుపోర్ట్ ఆఫీసర్స్ సమావేశము న్యూ ఢిల్లీ లోని జవాహర్ లాల్ నెహ్రూ భవన్ లో జరిగింది. 37 మంది పాసుపోర్ట్ ఆఫీసర్లు ఈ సమావేశములో పాల్గొన్నారు.

2. పాసుపోర్ట్ చట్టం 1967 ఏర్పడిన రోజైన జూన్ 24 ను విదేశాంగ శాఖ ప్రతి సంవత్సరం "పాసుపోర్ట్ సేవ దివస్" గా పాటిస్తుంది. భారత దేశములో పాసుపోర్ట్ మరియు ఇతర ప్రయాణ పత్రాలు జారీ కి బలమైన న్యాయ వ్యవస్థకు ఈ చట్టము పునాది వేసింది.

3. సమావేశపు ఆఖరి రోజు న తన వేలిడిక్టరీ ప్రసంగములో, విదేశాంగ మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్, పోయిన సంవత్సరం ఎంచుకొన్న లక్ష్యాలను సాధించినందుకు మరియు నిరంతర కృషితో మరియు దీక్షతో అన్నీ అవరోధాలను దాటినందుకు పాసుపోర్ట్ జారీ అధికారులనందరికి తన హృదయపూర్వక శుభాకాంక్షలను అందించారు. పాసుపోర్ట్ ఆఫీసులు అందిస్తున్న సౌమ్యత తో కూడిన మెరుగైన మరియు చురుకైన సేవలకు ప్రజలు చేస్తున్న పొగడ్తలను గూర్చి ఆమె చెప్పారు. గత ఒక్క సంవత్సరములో, విదేశాంగ శాఖ 1 కోటి పాసుపోర్ట్ సేవలను అందించింది, వారాంతాలలో అనేక పాసుపోర్ట్ సేవ కేంద్రాలలో (PSK) 500 కు పైగా పాసుపోర్ట్ మేళాలను నిర్వహించింది మరియు ప్రజలకు పాసుపోర్ట్ సేవలను దగ్గరగా తీసుకువెళ్ళేందుకు, దేశంలోని సుదూర ప్రాంతాలలో 100 కు పైగా పాసుపోర్ట్ సేవ కాంపు లను నిర్వహించింది. కొత్త ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత నార్త్ ఈస్ట్ లో 4 PSKలు మరియు కర్నాటక లో ఒక PSK మొదలయ్యాయి మరియు వీటితో కలిపి దేశములో ఇప్పుడు 82 PSKలు అయ్యాయి. పోయిన నెలలో పాసుపోర్ట్ సేవ కు ఒక్కసారిగా మూడు ISO సెర్టిఫికేషన్లు రావడాన్ని ప్రత్యేకముగా ఉదహరించారు.

4. పోలీసు వెరిఫికేషన్ ప్రక్రియలో విప్లవాత్మక మార్పులు తేగలిగే ఒక యాప్, 'ఎం పాసుపోర్ట్ పోలీసు' ను మరియు పాసుపోర్ట్ సేవ పై సమాచారాన్ని అందించే e-బుక్ ను ఆమె ప్రారంభించారు.

5. అసాధారణమైన సేవలందించినందుకుగాను, బాగా పని చేసిన పాసుపోర్ట్ ఆఫీసర్లకు మరియు సర్వీస్ ప్రొవైడర్ సిబ్బందికి విదేశాంగ మంత్రి "పాసుపోర్ట్ సేవ పురస్కార్" అవార్డులను అందించారు. పాసుపోర్ట్ జారీ ప్రక్రియలో పోలీసు వెరిఫికేషన్ ఓ ముఖ్యమైన అంశం కాబట్టి, వేగవంతమైన పోలీసు క్లియరెన్స్ సేవలకు గుర్తింపుగా ఢిల్లీ, గోవా మరియు హర్యానా పోలీసు విభాగాలకు కూడా ఆమె అవార్డులు ప్రదానం చేశారు.

6. కేంద్రీయ పాసుపోర్ట్ సంస్థ (CPO) పనితీరుపై మరియు నార్త్ ఈస్ట్ లో PSKలు మొదలవ్వటంపై విదేశాంగ సహాయ మంత్రి, జనరల్ డా. వి.కె సింగ్ (రిటైర్డ్) తృప్తిని వ్యక్తం చేశారు. పునరుద్దరించబడిన శక్తితో మరియు ప్రేరణతో, CPO సిబ్బంది మరిన్ని మైలురాళ్లను సాధిస్తారని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

7. పాసుపోర్ట్ ఆఫీసర్స్ సమావేశాన్ని విదేశాంగ కార్యదర్శి డా. ఎస్. జయశంకర్ పాసుపోర్ట్ సేవ దివస్ నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ దినాన్ని పాటించటం మరియు జ్ఞాపకం చేసుకోవటం మన బలాన్ని బలహీనతలను, జయాలను అపజయాలను విశ్లేషించుకోవటానికి మరియు రెండిటి మధ్య వున్న దూరాన్ని తగ్గించే దారులు వెదకటానికి అవకాశాన్ని ఇస్తుందని అన్నారు. ముఖ్యంగా, పాసుపోర్ట్ దరఖాస్తుదారుల సమస్యలను తీర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన పాసుపోర్ట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

8. పాసుపోర్ట్ సేవ విధానములో ఇప్పటికి 2.8 కోట్లకు పైగా పాసుపోర్ట్ సేవలు అందించబడినవి. ఈ సమావేశము, పాసుపోర్ట్ జారీ యొక్క స్థూల కార్యచరణ శైలిని మెరుగు పరచటం మరియు నమ్మకమును, వేగాన్ని, భద్రతను ఇంకా పారదర్శకతను పెంచే

విషయముపై దృష్టి పెట్టింది. CPO సిబ్బంది యొక్క పని మరియు జీవన అనుసంధానాన్ని మెరుగుపరచేందుకు యోగా పై ఒక సెషన్ ను కూడా ఈ కార్యక్రమములో భాగంగా చేశారు. కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంయమన కార్యక్రమములు చేపట్టేందుకు పాసుపోర్ట్ అధికారులు ఓ ముఖ్యమైన లింక్ గా చూడబడుతున్నారు.

న్యూ ఢిల్లీ

జూన్ 27, 2015